అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 03 జనవరి 2024 పేజీలు : 04

# వైసీపీ రెండో జాబితాలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఐదుగురుకి చోటు

- రెండు ఎంపి స్థానాలు, మూడు అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థుల ఖరారు
- ఇన్‌చార్జ్‌లను ప్రకటించిన మంత్రి బొత్స సత్యనారాయణ



అనంతపురం ఎంపి లోక్ సభ అభ్యర్థి మాలగుండ్ల శంకర్‌నారాయణ


హిందూపురం ఎంపి అభ్యర్థి శాంత


కళ్యాణదుర్గం శాసనసభ అభ్యర్థి తలారి రంగయ్య


పెనుకొండ శాసనసభ అభ్యర్థి ఉషాశ్రీ చరణ్


కదిరి నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి మగ్బుల్ అహ్మద్

**అనంతపురం, జనవరి 2 ప్రభాతవార్త బ్యూరో**

రాబోయే లోక్ సభ, శాసనసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అభ్యర్థుల ఎంపికలో భాగంగా ముందస్తుగా ఆయా నియోజకవర్గాలకు వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు గురువారం సాయంత్రం ప్రకటించింది. రాష్ట్ర మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్రప్రభుత్వ సలహాదారులడు సజ్జల రామకృష్ణారెడ్డి ఈమేరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల జాబితాను అధికారికంగా ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో వీరు అభ్యర్థులుగా వైసీపీ తరపున బరిలో ఉంటారు. వైసీపీ అధికారికంగా ప్రకటించిన జాబితాలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి కింది పేర్లు ఉన్నాయి. వైసీపీ తరపున అనంతపురం ఎంపి స్థానానికి కురుబ సామాజిక వర్గానికి చెందిన మాలగుండ్ల శంకర్‌నారాయణ (పెనుకొండ ఎమ్మెల్యే), హిందూపురం ఎంపి స్థానానికి వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన జె.శాంతి (బళ్లారి మాజీ ఎంపి), కదిరి అసెంబ్లీ నియోజకవర్గంకు ముస్లిం మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన మక్బుల్ అహ్మద్‌ను, పెనుకొండ శాసనసభ నియోజకవర్గంకు కురుబ సామాజిక వర్గానికి చెందిన ఉషాశ్రీ చరణ్ (ప్రస్తుత మంత్రి), కళ్యాణదుర్గం అసెంబ్లీ స్థానానికి తలారి రంగయ్య (అనంతపురం ఎంపి), వైసీపీ ఇన్‌చార్జ్‌గా ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో వీరు అభ్యర్థులు అయ్యే అవకాశం ఉంది.

# కదిరి వైసీపీ ఇన్‌చార్జ్‌గా మగ్బుల్ అహ్మద్


ముఖ్యమంత్రితో మగ్బుల్

**కదిరి, జనవరి 2 ప్రభాతవార్త**

కదిరి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్‌గా బిఎస్.మగ్బుల్ అహ్మద్‌ను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు మంగళవారం రాత్రి వైసీపీ అధిష్టానం రెండో జాబితాను విడుదల చేసింది. కదిరి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా వ్యాపార వేత్త మైనార్టీనేత మగ్బుల్ అహ్మద్‌కు ఇన్‌చార్జ్‌గా ఖరారు చేయడంపై మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అంగన్‌వాడీ కార్యకర్తలు విధుల్లోకి చేరండి

- ఎన్నో సమస్యలను ప్రభుత్వం పరిష్కరించింది.. జీతాలు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు
- ఉద్యోగాల్లోకి చేరకపోతే కఠిన చర్యలు తప్పవు - జిల్లా కలెక్టర్ గౌతమి వెల్లడి



**అనంతపురం, జనవరి 2 ప్రభాతవార్త బ్యూరో**

అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు వెంటనే తమ ఆందోళనలను వీడనాడి ఉద్యోగాల్లోకి చేరాలని జిల్లా కలెక్టర్ గౌతమి విజ్ఞప్తి చేశారు. అంగన్వాడీ కార్యకర్తల ఆందోళనల వల్ల పిల్లలు, బాలింతలు, గర్భవతుల ఇక్కట్లకు గరవుతున్నందున అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు వెంటనే తమ ఆందోళనలను వీడనాడి విధుల్లోకి చేరాలి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించిందన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని నిరసన కార్యక్రమాలు వీడనాడి విధుల్లోకి చేరాలని, అట్లు చేరకపోతే ప్రభుత్వ ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ గౌతమి ఒక ప్రకటనలో హెచ్చరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు 11 డిమాండ్లతో డిసెంబర్ 12వ తేది నుంచి నిరవదిక సమ్మె చేస్తున్నారు. మంత్రుల బృందం ప్రభుత్వ కార్యదర్శి, ముఖ్య కార్యదర్శి, మహిళా అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఆర్థిక శాఖ, వివిధ స్థాయిల్లో అనేక దఫాలుగా చర్చల తర్వాత ప్రభుత్వం కొన్ని డిమాండ్లను అంగీకరించిందని ఆమె తెలిపారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వ జీవోలను కూడా జారీ చేసిందని అందుకు అవసరమైన నిధులను కూడా విడుదల చేసిందని ఆమె తెలియజేసిందన్నారు. పెండింగ్‌లో ఉన్న అద్దెలు, కూరగాయలు, పోపు దినుసులు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ ఖర్చులు, నిర్వహణ చార్జీలును ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. అంగన్‌వాడీ సహాయకులను అంగన్‌వాడీ కార్యకర్తలుగా పదోన్నతి కల్పించేందుకు వయో పరిమితిని 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచుతూ జీవో నెంబర్ 44ను జారీ చేసినట్లు ఆమె గుర్తు చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు నెలకొకసారి, అంగన్‌వాడీ సహాయకులకు రెండు నెలలకోసారి టిఎడిఎ, క్లైం చేసుకోవడానికి గత డిసెంబర్ 20వ తేది నుంచి అమలు అయ్యే విధంగా ఉత్తర్వులు ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. అంగన్‌వాడీ సహాయకుల, కార్యకర్తల గరిష్ట వయోపరిమితిని 62 సంవత్సరాలుగా నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దెకింద 66.54 కోట్లు, పరిపాలన ఖర్చుల కింద 7.84 కోట్లు, చిన్నచిన్న మరమ్మత్తుల కోసం 6.36 కోట్ల రూపాయలను బడ్జెట్ కింద ప్రభుత్వం విడుదల చేసిందని ఆమె తెలిపారు. 2019 నుంచి అంగన్‌వాడీ వర్కర్ల జీతాలను 11,500, మినీ అంగన్‌వాడీ జీతాలను 7,000లకు, అంగన్‌వాడీ హెల్పర్ల జీతాలను 7వేలకు, అలాగే 2013 నుంచి అంగన్‌వాడీ కార్యకర్తలకు సూపర్‌వైజర్లుగా ప్రమోషన్లు ఇవ్వలేదు. రాష్ట్ర విభజన తర్వాత తొలిసారిగా ప్రమోషన్లు ఇచ్చి 560 గ్రేట్-2 సూపర్‌వసజర్ పోస్టులను భర్తీ చేయడం జరిగింది. ఇదే సందర్భంలో సూపర్‌వైజర్ పోస్టులకు పరీక్షలు రాసి వారి వయోపరిమితిని 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచుతూ వారి అనుకూల నిర్ణయాన్ని ప్రభత్వం తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. దీంతో 9 ఏళ్లుగా ప్రమోషన్‌కోసం ఎదురు చూస్తున్న వారిలో ఎక్కువమంది పోటీ పడే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. అన్నింటి కంటే ముఖ్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలకు అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులను అర్హులుగా నిర్ణయించి వారికి డిపిటి ద్వారా 1313 కోట్లు అందించారన్నారు. నవరత్నాల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న విద్య దీవెన, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ రైతు భరోసా, జగనన్న వసతి దీవెన, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ తదితర పథకాలను అంగన్వాడీ కార్యకర్తలకు, సహాయకులకు వర్తింప చేసినట్లు కలెక్టర్ తెలియజేశారు. ఈ ఏడాది నుంచి అంగన్వాడి కార్యకర్తలకు, సహాయకులకు జీవిత భీమా కూడా వర్తింప చేస్తోందని, ప్రభుత్వ భీమా కింద రూ.2 లక్షల వరకు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు గతంలో మాదిరి వండి ఇచ్చే ఇబ్బంది లేకుండా టేక్ హోం రేషన్ పద్దతిని ప్రభుత్వం అమలో్లకి తెచ్చి ందని, దీని వల్ల వారికి పనిభారము తగ్గడమే కాకుండా పారదర్శకంగా నాణ్యమైన సేవలు అందించే మార్గాలను అంగన్‌వాడీలకు అందిస్తూ 2023 నుంచి ప్రభుత్వం డ్రై రేషన్ అందిస్తోందని కలెక్టర్ వివరించారు. ఈ విధంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు, సహాయకులకు ప్రభుత్వం చేస్తున్న చేయబోయే కార్యక్రమాల గురించి కలె క్టర్ గౌతమి ఒక ప్రకటనలో పూర్తిగా వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర క్యాబినెట్ మంత్రుల సముదాయం, ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ, ముఖ్య కార్యదర్శి స్థాయి అధికారులు అంగన్వాడీ సహాయకులు, కార్యదర్శిలతో పలు దఫాలు చర్చించి సమ్మెను విరమింపచేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్ఎంఎస్‌ల ద్వారా అంగన్‌వాడీ కార్యకర్తలకు కూడా సమ్మెను విరమించుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ పరిస్థితుల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల న్యాయమైన కోరికలన్నింటినీ ప్రభుత్వం పరిష్కరించడానికి కృత నిశ్చయంతో ఉందని, ఇప్పటికే చాలా డిమాండ్లను పరిష్కరించిందన్న విషయాన్ని గుర్తుంచుకుని ఆందోళనలను వీడనాడి విధుల్లోకి చేరాలని కలెక్టర్ గౌతమి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. 53.7 శాతం గర్భవతులు రక్తహీనతతో ఉన్నారని, 29.6 శాతం మంది ఐదు సంవత్సరాలలోపు పిల్లలు బరువు తక్కువగా ఉన్నారని, 16.1 శాతం 5 సంవత్సరాల చిన్నారులు ఎత్తుకు సరైన బరువు లేకుండా ఉన్నారని గుర్తుంచుకోవాలని వారు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల పోషక పంపిణీలో జరుగుతున్న అంతరాయం వల్ల వారి ఆరోగ్య, పోషణ స్థాయి దిగజారే ప్రమాదం ఉందన్న విషయాన్ని గుర్తుంచుకుని బాలింతలు, గర్భిణీ స్త్రీలు, పసిపిల్లలకు పౌష్టికాహారాన్ని అందించేందుకు పరిస్థితులను సహృదయంతో అర్థం చేసుకోవాలని సమ్మెను వీడనాడాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జనవరి 5వ తేదిలోపు అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు విధులకు హాజరు కావాలని కోరుతున్నాము. అట్లు హాజరు కాని వారిపై ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ గౌతమి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# అంగన్‌వాడీల కొరకు ప్రభుత్వం ఎంతో చేసింది

-ప్రభుత్వానికి సహకరించి ఆరోగ్యాభివృద్ధికి పాటుపడాలి -జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు



**శ్రీసత్యసాయి జిల్లా, జనవరి 02, ప్రభాతవార్త ప్రతినిధి:**

తమ డిమాండ్ల సాధన కొరకు నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల కొరకు ప్రభుత్వం ఎంతో చేసిందని, ప్రభుత్వానికి సహకరించి సమ్మె విరమింపజేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శ , ముఖ్య కార్యదర్శి మహిళా అభివృద్ధి,శిశుసంక్షేమ శాఖ, ఆర్థిక శాఖలు వివిధ స్థాయిలలో అనేక దఫాలుగా చర్చలు జరిపి డిమాండ్లకు అంగీకరిస్తూ తదనుగుణంగా జీవోలు జారీ చేయడం జిగిందన్నారు. పెండింగ్ అద్దెలు, కూరగాయలు, పోపుదినుసులు, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ ఖర్చులు, చార్జీలు విడుదల చేయడం జరిగిందన్నారు. 2019 నుండి అంగన్ వాడీ వర్కర్ల జీతాలను 11,500లకు, మినీ అంగన్‌వాడీ వర్కర్లకు రూ.7 వేలు చొప్పున, హెల్పర్లకు రూ.7 వేల చొప్పున జీతాలు పెంచడం జరిగిందన్నారు. 2013 నుండి అంగన్‌వాడీ కార్యకర్తలను సూపర్‌వైజర్లుగా పదోన్నతులు ఇవ్వలేదని, రాష్ట్ర విభజన తరువాతా 560 గ్రేడ్-2 సూపర్‌వైజర్ల పోస్టులు భర్తీ చేయడం జరిగిందన్నారు. అలాగే సూపర్‌వైజర్ల పరీక్షలు రాసే వారికి 45 యేళ్ళ నుండి 50 యేళ్ళకు వయోపరిమితి పెంచడం జరిగిందని, 9 యేళ్ళుగా పదోన్నతులకొరకు ఎదరుచూస్తున్న వారిలో ఎక్కువ మంది పోటీపడే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. అన్ని కంటే ముఖ్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు అర్హులును చేస్తూ వారికి డిబిటి ద్వారా రూ.1313 కోట్లు అందించడం జరిగిందని, ఈ యేడాది నుండి అంగన్‌వాడీ వర్కర్లకు, హెల్పర్లకు జీవిత భీమాను కూడా వర్తింప చేస్తోందని, ప్రమాద భీమాను రూ.2 లక్షల వరకు చెల్లించడం జరుగుతోందన్నారు. అంతే కాకుండా గర్భవతులు, బాలింతలు, పిల్లలకు గతంలో వండి ఇచ్చే ఇబ్బంది లేకుండా టేక్ హోం రేషన్ పద్ధతిని అమల్లోకి తెచ్చిందని, దీనివల్ల పనిభారం తగ్గడమేకాకుండా పారదర్శకంగా నాణ్యమైన సేవలు అందించే మార్గాలను అంగన్‌వాడీలకు అందిస్తూ 2023 నుండి డ్రైరేషన్ అందిస్తోందన్నారు. ఇలా ప్రభుత్వం ఎన్నో విధల అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల అభివృద్ధికి కృషి చేస్తోందని, ఇప్పుడు అంగన్‌వాడీ కేంద్రాలలో అందించే సేవలకు ఆటంకం ఏర్పడినందున గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, అణగారిన వర్గాల ప్రజల యొక్క ప్రయోజనాల దృష్ట్యా అంగన్‌వాడీ కేంద్రాలలో అందించే సేవలను కొనసాగించాల్సిన అవసరంత ఎంతైనా ఉందన్నారు. వారి ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా అంగన్‌వాడీలు తమ సమ్మెను విరమించి ప్రభుత్వానికి, ప్రజలకు సహకరించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు.

# 6న జెఎన్‌టియుఎ స్నాతకోత్సవం

- గవర్నర్‌ను ఆహ్వానించిన విసిరంగ జనార్ధన్ - ఏర్పాట్లను పరిశీలించిన జెసి కేతన్‌గార్గ్


గవర్నర్ పర్యటన ఏ ర్పాట్లను పరివీలిస్తున్న జెసి కేతన్‌గార్గ్

**అనంతపురం సిటీ, జనవరి 2 ప్రభాతవార్త**

జెఎన్‌టియుఏ 13వ వార్షికోత్సవం ఈ నెల 6న జరగ నుంది. జెఎన్‌టియుఏ 13వ వార్షికోత్సవంకు సంబంధించి అధికార యంత్రాంగం ఇప్పటికే ఏర్పాట్లను పూర్తి చేసింది. జెఎన్‌టియుఏ 13వ స్నాతకోత్సవానికి ఛాన్స్‌లర్ హోదాలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరు కానున్నారు. జెఎన్‌టియుఏ విసి రంగ జనార్ధన్ మంగళవారం రాష్ట్ర గవర్నర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి స్నాతకోత్సవ ఆహ్వాన పత్రికను స్వయంగా అందించారు. జెఎన్‌టియుఏ స్నాతకోత్సవానికి గవర్నర్ రానున్న నేపథ్యంలో జెఎన్‌టియుఏలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ జెఎన్‌టియుఏలో మంగళవారం పరిశీలించారు. స్నాతకోత్సవం నిర్వహించనున్న ఆడిటోరియంతోపాటు రాకపోకల మార్గాలపై రిజిస్ట్రార్ శశిధర్‌తో కలిసి చర్చించారు. 6న నిర్వహించనున్న స్నాతకోత్సవానికి అవసరమైన ఏర్పాట్లను జెఎన్‌టియుఏ యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తోంది. స్నాతకోత్సవానికి తొలిసారిగి గవర్నర్ రానుండటంతో ఎలాంటి లోటుపాట్లు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.


గవర్నర్‌ను ఆహ్వానిస్తున్న విసి రంగ జనార్ధన్

# వైసీపీలో చేరిన బళ్లారి మాజీ ఎంపి జె.శాంత

- లోక్ సభ ఎన్నికల్లో బరిలోకి.. - 2009లో వైఎస్ జగన్‌తో కలిసి లోక్ సభలో ఎంట్రీ


వైసీపీలో చేరుతున్న బళ్లారి మాజీ ఎంపి జె.శాంత

**అనంతపురం, జనవరి 2 ప్రభాతవార్త బ్యూరో**

బళ్లారి జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పిన వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి శ్రీరాములు సోదరి బళ్లారి మ ఆజీ ఎంపి జె.శాంత మంగళవారం వైసీపీలో చేరారు. జె.శాంత భారతీయ జనతాపార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర ము ఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరి వైసిపి కండువా కప్పుకున్నారు. వైసీపీ రీజనల్ ఇన్‌చార్జ్, ఎంపి మిథున్‌రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తాడేపల్లిలోని సీఎం నివాసంలో మాజీ ఎంపి శాంత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోవడం ఉమ్మడి అనంతపురం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన శాంత అనంతపురంజిల్లా గుంతకల్లులో వివాహం చేసుకుంది. సామాన్య మధ్య తరగతి కుటుంబానికి చెందిన శాంతకు గతంలో బళ్లారి ప్రాంతానికి చెందిన కీలక నేత, మాజీ మంత్రి శ్రీరాములు, ఓబులాపురం మైనింగ్ అధినేత గాలి జనార్ధన్‌రెడ్డి సహకారం వల్ల బళ్లారి ఎంపిగా 2009 ఎన్నికల్లో బరిలో దిగి ఎంపి అయ్యింది. తెలుగు, కన్నడ భాషల్లో ఎదుటివారిని ఆకట్టుకునే స్వభావం శాంతకు ఉంది. ఇదే సమయంలో 2009 లోక్ స భ ఎన్నికల్లో కడప స్థానం నుంచి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంపిగా గెలిచి ల ఓక్ సభలో అడుగు పెట్టారు. ఆ విధంగా ఇద్దరు లోక్ సభలో ఒకేసారి ప్రవేశించారు. ఈ నేపథ్యంలో కొన్ని సార్లు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పార్లమెంట్‌లోని సెంట్రల్ హాల్‌లో కలుసుకున్న సందర్భాలు ఉన్నాయి. కానీ ఆ తర్వాత సీఎం జగన్‌తో ఎప్పుడు కలవలేదని మాజీ ఎంపి శాంత తన సన్నిహితులతో చెబుతోంది. ప్రస్తుతం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మార్పులో భాగంగా వైసీపీ అధిష్టాన వర్గం పావులు కదుపుతోంది.

ఇందులో భాగంగా హిందూపురం లోక్ సభ నుంచి వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎంపి జె.శాంతను వైసీపీ తరుపున బరిలో దింపాలని ఒక ఆలోచన ఉన్నట్లు సమాచారం. అనంతపురం లో క్ సభను వైసీపీ తరపున కురుబ సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎంపి శంకర్‌నారాయణ బరిలో దింపాలని ఒక ఆలోచన ఉంది. ఈ రెండు లోక్ సభ స్థానాలకు మరికొందరు అభ్యర్థులు ఆశిస్తున్నప్పటికీ వీరి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి.

# రాష్ట్ర గవర్నర్ పర్యటనను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 2 ప్రభాతవార్త**

రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ ఈ నెల 6వతేదీన బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో నిర్వహించే వికసిత్ సంకల్పయాత్ర కార్య క్రమంలో పాల్గొననున్నారని ఎలాంటి లోటుపాటు లేకుండా రాష్ట్ర గవర్నర్ పర్యటన కోసం అన్ని ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీకాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర గవర్నర్ పర్యటన నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్య క్రమంలో పాల్గొంటారన్నారు. రాష్ట్ర గవర్నర్ పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని,, విద్యుత్ సమస్య లేకుండా చూడాలన్నారు. సభాస్థలి, కుర్చీలు, బారికేడ్ల ఏర్పాటు చేయాలని, పటిష్ట బందోబస్తు వుండాలన్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా గవర్నర్ పర్యటన జరిగేలా అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలన్నారు. అనంతరం జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం కింద గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి విజయభాస్కర్‌రెడ్డి, డిఆర్‌ఒ గాయత్రీదేవి, ఆర్డీఒ గ్రంధి వెంకటేష్, డిపిఒ ప్రభాకర్‌రావు, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డిఆర్‌డిఎ, హౌసింగ్ పిడి నరసింహారెడ్డి, పశుసంవర్ధకశాఖ జెడి సుబ్రమణ్యం, ఎల్‌డిఎం సత్యరాజ్, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, పిఆర్ ఎస్ఇ భాగ య్యరాజ్, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, డిటిసి వీర్రాజు, బిసి కార్పోరేషన్ ఇడి సుబ్రమణ్యం, సోషల్ వెలే ్ఫర్ జెసి మధుసూదన్‌రావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఇహషాన్‌బాష, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రూప్లనాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలల్లో వైసీపీ ఖాళీ అవుతుంది

- సొంత పార్టీ నేతలే ఈ ప్రభుత్వంపై విసిగిపోయారు
- అందుకే అంతా తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారు - మాజీ మంత్రి పరిటాల సునీత వ్యాఖ్యలు
- రామగిరి మండలంలో పలువురు వైసీపీ నాయకులు టిడిపిలో చేరిక


మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

వివరాలు 4లో...



## మున్సిపల్ కార్మికులపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తోంది

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 2 ప్రభాతవార్త


మాట్లాడుతున్న ఉమా మహేశ్వరనాయుడు

మున్సిపల్ కార్మికులపై వైసీపీ ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని కళ్యాణ దుర్గం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు అన్నారు. మంగళ వారం పట్టణంలో చేపడుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మెకు ఉమా మహేశ్వరనాయుడు సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగన్‌రెడ్డి పాదయాత్రలో మున్సిపల్ కార్మికులకు రెగ్యులర్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనంతోపాటు పలు హామీలు ఇచ్చారన్నారు. కాని అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం నాలుగున్నరేళ్లు కావస్తున్నా, మున్సిపల్ కార్మికుల సమస్యలను పెడచెవిన పెట్టారని వాపోయారు. వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశ ంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్య, సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం

గుమ్మఘట్ట, జనవరి 2 ప్రభాతవార్త

మండల పరిషత్‌కార్యాలయం, గుమ్మఘట్టలో వైద్య సిబ్బంది, సచివాలయ సెక్రెటరీ సిబ్బందితో జరిగిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వం తలపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష-2 గుమ్మఘట్ట మండలంలో అన్ని సచివాలయం గ్రామాలలో ఈ క్రింది షెడ్యూల్ ప్రకారం విజయ వంతంద చేయాలని ఎంపిడిఓ నరసింహమూర్తి, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రమేష్ తెలిపినారు. కావున ఆయా సచివాలయంలో గ్రామాల ప్రజలు ఆరోగ్య సురక్ష శిభిరములు సద్వినియోగం చేసుకోవాలీని వైద్యాధికారి తెలిపారు. ఈ సమావేశంలో ఇఓపిఆర్‌డి సురేష్‌బాబు, కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్ మురళీ ధర్, సూపర్ వైజర్‌లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రిటైర్డ్ పంచాయితీరాజ్ డివిజన్ ఫణిరాజా రావు మృతికి సంతాపం

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 2 ప్రభాతవార్త


ఫణిరాజా రావు (ఫైల్‌ఫోటో)

విలువలకు నిలువెత్తు నిదర్శనం, నీతి, నిజాయితీగా విశేషమైన సేవలు అందించిన ఫణిరాజారావు మృతి తీరని లోటని ఈ రిటైర్‌మెంట్ అయిన మరల ఆర్‌డిటి లాంటి స్వచ్చంద సంస్థలో కూడా ప్రజలకి సేవలు అందించిన ఉత్తములు ఫణిరాజారావు అనిజిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవా ధ్యక్షులు చల్లా రాజశేఖర్ సో మవారం తమ చల్లా కాంప్లెక్స్‌లో సమావేశంలో రెండు నిము షాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. సమావేశంలో రాష్ట్ర ఉత్తమ సూఆమాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్‌చౌదరి, జర్నలిస్టు లింగప్రసాద్, ఆంగ్ల అధ్యపకులు మల్లికార్జున, జడ్పిహెచ్‌ఎస్ నార్త్ హై స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ కిరణ్ చౌదరి, రోజ్లీ రాజేష్, ఓబుళరాజు, కరణం మల్లికార్జునబాబు, మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్‌పెక్టర్ హరి, కౌన్సిలర్ ఐ.సుధీర్, కరణం నాగరాజు, అమానుల్లా తదితరులు సంతాపం ప్రకటించారు.

## కబడ్డి విజయం సాధించాలి... బండి క్రిష్టప్ప...

రాయదుర్గం, జనవరి 02 ప్రభాతవార్త:


క్రీడాకారులకు టిషర్టులు, బూట్లు పంపిణీ చేస్తున్న బండి క్రిష్టప్ప.

రాయదుర్గం పరిధిలో త్వరలో జరగనున్న కబడ్డి పోటీల్లో విజయం సాధించాలని మహర్షి వాల్మీకి యూత్ కబడ్డి టిమ్‌కు రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో సిఐ బోయ శేఖర్, ఆ వాల్మీకి సేవా సమితి కోశాధికారి రఘు, సభ్యులు సత్తి తదితరులతో కలిసి కబడ్డి యూత్ టిమ్‌కు యూనిఫామ్ టిషర్టులు, బూట్లుపంపిణీచేశారు. రూ.16,000వేలు విలువచేసే టిషర్టులపై వాల్మీకిచిత్రం ముద్రించి ఆబృందంకుఅందించి గతంలో సాధించిన విజయాన్ని తిరిగి పునరావృతం చేయాలని క్రీడల్లో యువతకు స్పూర్తి నింపాలని ఆయన ఆ బృందం సభ్యులకు చెప్పారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శరీర దారుఢ్యం బలపడి ఆరోగ్యవంతులుగా విరాజల్లుతారని క్రీడలోన్ల నైపుణ్యతను పెంచుకోవాలని యువకులకు సూచించారు.

## గడప గడపకు అయోధ్య శ్రీరామ అక్షింతలు వితరణ...

రాయదుర్గం, జనవరి 01 ప్రభాతవార్త:


అక్షతలను ఊరేగిస్తున్న దృశ్యం...

మండల పరిధి లోని మల్లాపురం గ్రామంలో మంగళవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అక్షింతలు గడప గడపకు చేర్చే కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటి గౌరవ అధ్యక్షులు రామ్మూర్తిస్వామిజీ అర్చకల్లు సుబ్రహ్మణ్యం స్వామి పాల్గొని అక్షతలు వితరణ చేశారు. ఈ కార్యక్రమం వాల్మీకి విగ్రహం నుండి ఆంజినేయస్వామి దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించి శ్రీరామ అయోధ్య గొప్పతనాన్ని వివరించారు. గ్రామానికి చెందిన శ్రీదేవి భజన సంగం సభ్యులు శ్రీరామ జపంతో ఊరేగించారు. విశ్వహిందూ పరిషత్ వెంకటేశులు, మాజీ సైనికులు జోగప్ప, భజన సంగం సభ్యులు ఉమాపతి, ముత్తప్పస్వామి, జయన్న పాల్గొన్నారు.

## ఎంఎల్‌ఎ అభ్యర్థిగా తలారి రంగయ్య నియామకంతో సంబరాలు

కంబదూరు జనవరి 02 ప్రభాతవార్త


బాణాసంచాకాల్చి సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

కళ్యాణదుర్గం నియోజకవర్గానికి వైకాపా తరపున ఎంఎల్‌ఎ అభ్యర్థిగా, సమన్వయకర్తగా అనంతపురం ఎంపి తలారి రంగయ్య పేరు ర్యాకమిటీ ప్రకటించడంతో మంగళవారం రాత్రి కంబదూరు మండల కేంద్రంలోని వైఎస్సార్ కూడలిలో టపాకాయలు కాల్చి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు సంబరాలు చేసుకున్నారు.

## నేడే పింఛన్ పెంచే ఉత్సాహం

బెలుగుప్ప, జనవరి 2 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి జి.రామచంద్ర 3వ తేదిన 1/2024లో పింఛన్ పెంచే ఉత్సాహం నిర్వహిస్తామని పత్రికా విలేకర్లతో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో 5,811 పింఛన్లు ఈ నెల 31 కొత్త పెన్షన్లు మంజూరు అయ్యాయని, మండలం మొత్తానికి 1.75 లక్షల రూపాయలు పింఛన్ దారులకు అందజేస్తామని, ప్రజాప్రతినిధులు అధికారులు ఆ గ్రామాల్లో గ్రామ సచివాలయాల్లో హాజరు కావాలని తెలిపారు.

## తమ డిమాండ్లను పరిష్కరించాలని గోమాతకు వినతి....

రాయదుర్గం రూరల్, జనవరి 01 ప్రభాతవార్త:


గోమాతకు వినతిపత్రం అందిస్తున్న అంగన్వాడీలు....

ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తమ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చూపుతున్నాడని, కనీసం గోమతకు వినతిపత్రం సమర్పించినా తమ సమస్యలను పరిష్కరించడానికి దారిచూపుతాడేమో అన్న ఆలోచనతో మంగళవారం 22వ రోజు అంగన్వాడీలు గోమతకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము సుదీర్ఘ కాలంగా మాడిమాండ్ల సాధనకై సమ్మె బాటపడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం చూసిచూడనట్లు తమ గోడును ఏమాత్రం పట్టించుకోకుండా మాకు విరుద్దంగా విధులకు హాజరు కావాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని, విధులకు హాజరు కానీ వివరాలు సేకరించాలని చెప్పడం హేయమైన కార్యమని తాము న్యాయంగా పోరాటం చేస్తుంటే ఇలాంటి నిర్ణయం తీసుకోవడం పుండుమీద కారం చల్లినట్లు ప్రభుత్వం తీరు ఉందని, ఈ ప్రభుత్వంపై మా డిమాండ్లను సాధించే దాక మేము విరమించే ప్రశక్తిలేదని సమ్మెను మరింత ఉధృతంగా చేస్తామని, కలెక్టర్ కార్యాలయం ముట్టడి తనదనంతరం, సిఎం కార్యాలయం ముట్టడి కార్యక్రమాలు కూడా చేపడుతామని, ఎట్టి పరిస్థితుల్లో మేము వెనుకంజ వేసేప్రశక్తేలేదని వారు సమ్మెను కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మా డిమాండ్ల పరిష్కారంపై మగ్గుచూపాలని వారు కోరారు.

## ఆడుదాం ఆంధ్రలో షటిల్ టోర్నమెంట్

బెలుగుప్ప, జనవరి 2 ప్రభాతవార్త


షటిల్ ఆడుతున్న క్రీడాకారులు

మండల కేంద్రంలో సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా షటిల్ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేసి క్రీడాకారులతో ఆడించారు. గెలుపొందిన వారిని నియోజకవర్గస్థాయిలో ఆడిస్తామని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డ్రిల్ టీచర్ రాజశేఖర్, కెజిబివి డ్రిల్ టీచర్ సంధ్య, సన్‌రైజర్స్ క రస్పాండెంట్ మారెన్న, మండల విద్యాధికారులు హరికృష్ణ, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ

హిందూపురం, జనవరి 2 ప్రభాతవార్త


అక్షింతలు పంపిణీ చేస్తున్న రమేష్‌రెడ్డి

అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముడి పూజిత అక్షింతలు బిజెపి నాయకులు మినిస్ట్రీ ఆఫ్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో హిందూపురం మున్సిపాలిటీ 11వవార్డులో ఇంటింటికి వెళ్లి అందచేశారు. మోడల్‌కాలనీలో శ్రీవ్యాసరాయ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం నుండి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి అక్షింతలను, రామమందిరం చిత్రపటం ఆహ్వానపత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ అయోధ్యరాముడు అక్షింతలను ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో స్వీకరించాలని అయోధ్య రాముడు అక్షింతలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.

## బిజెపి మండల కమిటీ ఏర్పాటు

లేపాక్షి, జనవరి 2 ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ లేపాక్షి మండల కమిటీని మంగళవారం అధ్యక్షులు నరసింహామూర్తి ఆధ్వర్యంలో ఎంపికైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి, జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ సూచనలతో మండల కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా బిజెపి మండల ఉపాధ్యక్షులుగా మార్గం అరవింద్, అశ్వర్థదాస్, గిరేంద్ర, వెంకటేష్, గోపాల్, ప్రధాన కార్యదర్శులుగా నాగభూషణ, ఎస్.నరసింహమూర్తి, కార్యదర్శులుగా చంద్రశేఖర్, నాగరాజు, కె.నరసింహమూర్తి, నారాయణ, సురేష్, శంకర్‌రెడ్డి, ట్రెజరర్‌గా శివకుమార్‌లను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా యువమోర్చా అధ్యక్షులుగా రాజు, కిసాన్‌మోర్చా అధ్యక్షుడిగా టిఆర్ నరసింహమూర్తి, ఎస్‌సి మోర్చా అధ్యక్షులుగా నరేష్, ఓబిసి మోర్చా అధ్యక్షునిగా ప్రకాష్‌ను ఎంపిక చేసినట్లు మండల అధ్యక్షులు తెలిపారు.

## దున్నపోతుకు వినతి

### -అంగన్‌వాడీల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా

లేపాక్షి, జనవరి 2 ప్రభాతవార్త


దున్నపోతుకు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

రాష్ట్ర వ్యాప్తంగా న్యాయమైన సమస్యల సాధనకు చేస్తున్న అంగన్‌వాడీల సమ్మె మంగళవారం 22వ రోజుకు చేరుకుంది, ఈ సందర్భంగా సిఐటియు, ఏఐటియుసి, అంగన్‌వాడి సంఘాల ఆధ్వర్యంలో గ్రామాల్లో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడి కార్యకర్తలు, మినీ అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు దున్నపోతుకు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు పలు సమస్యలు ఎదుర్కొంటూ నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వంపై దున్నపోతుమీద వాన కురిసినట్లు వుందన్నారు. తమకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగభద్రత కల్పించాలని, ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, మినీ అంగన్‌వాడి కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాములకు అన్నదానం......

బొమ్మనహాళ్, జనవరి 02 ప్రభాతవార్త:


ప్రత్యేక అలంకరణలో ఉన్న అయ్యప్పస్వామి

రాయదుర్గం పట్టణంలోని భంభంస్వామి ఆశ్రమం సమీపంలో ఉన్న శ్రీ అయ్యప్పస్వామి సన్నిదానంలో మంగళవారం అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేసినట్లు గురుస్వామి హనుమంతు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి పుష్పఅలంకరణ, శరణుగోష, నైయాబిషేకం, పంచామృతం అభిషేకాలు నిర్వహించినట్లు స్వామి తెలిపారు. అనంతరం మధ్యాహ్నం దాదాపు 150మంది స్వాములకు అన్నదానం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన స్వామివారి ఇరుముడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గురుస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కరవీరస్వామి, శివప్రసాద్(ఓంస్వామి), అయ్యప్పమాల ధరించిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబువి బూటకపు హామీలు

హిందూపురం, జనవరి 2 ప్రభాతవార్త



మాట్లాడుతున్న వేణురెడ్డి

ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబువి బూటకపు హామీలని హిందూపురం వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి అన్నారు. మంగళవారం హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 32వ వార్డులో వై ఏపి నీడ్స్ జగన్ కార ్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేణురెడ్డి పాల్గొని నవరత్నాల సంక్షేమ పథకాల బోర్డును వైసిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు చిత్తశుద్ధిలేని హామీలతో ప్రజలను బుట్టలో వేసుకుని, అధికారంలోకి వచ్చిన తరువాత వంచించడంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సిద్ధహస్తులు, ఆయన ఏ మాట చెప్పినా అది రాజకీయ లబ్ది కోసమే తప్ప ఆచరణలోకి తీసుకరారన్నారు. కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల ముందు పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలుచేశారని నేడు దేశంలోనే ఏపి సంక్షేమ పాలనతో నెంబర్‌గా నిలిచిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా చంద్రబాబు బూటకపు మాటలు చెప్పి ప్రజలను వంచించేందుకు కుట్రలు చేస్తారని ప్రజలు చంద్రబాబు కుట్రలను తిప్పి కొట్టి మళ్లీ ఒకసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరాంరెడ్డి, వైసిపి పట్టణ ఏబ్లాక్ కన్వీనర్ సిపిసి సాదిక్, కౌన్సిలర్లు రేష్మ, ఆసిఫ్, లక్ష్మీ, మహేష్‌గౌడ్, మల్లికార్జున, షాజియా, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీమా కార్డుల పంపిణీ

హిందూపురం, జనవరి 2 ప్రభాతవార్త


కార్డులు అందచేస్తున్న వేణుగోపాల్‌రెడ్డి

హిందూపురం మార్కెట్ హమాలీ సంఘం కార్మికులకు మంగళవారం మార్కెట్‌యార్డు హమాలీ సంఘం గౌరవాధ్యక్షులు కొండూరు వేణు గోపాల్‌రెడ్డి చేతులు మీదుగా బీమా కార్డులను పంపిణీ చేశారు. ఈ బీమా ద్వారా 10 లక్షల రూపాయల చొప్పున 374 కుటుంబాలకు లబ్ది చేకూరుతుందన్నారు. ఈ కార్య క్రమంలో మండి మర్చంట్ అధ్యక్షులు శ్రీకాంత్, నిఖిల్, దీపక్, హమాలీ సంఘం అధ్యక్షులు ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

## భూ హక్కు చట్టాన్ని రద్దు చేయాలి

హిందూపురం టౌన్, జనవరి 2 ప్రభాతవార్త



ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయవాదులు

ఆంధ్రప్రదేశ్ భూ హక్కు చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హిందూపురంలో న్యాయవాదులు ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ నూతన చట్టం వల్ల ప్రజల స్థిరాస్థి హక్కులకు భంగం వాటిల్లుతోందన్నారు. ఈ చట్టం ద్వారా ఆస్తి హక్కును నిర్ణయించే అధికారాన్ని సివిల్ కోర్టు పరిధి నుండి తీసేసి రెవెన్యూ అధికారులను ట్రిబునల్ చైర్మన్‌గా పెట్టి వారికి అప్పగిస్తారని చెప్పారు. ఈ ట్రిపునల్‌కు సివిల్ ప్రొసీజర్ కోడ్, ఎవిడెన్స్ యాక్ట్, స్పెసిఫిక్ రిలీఫ్ యాక్ట్, లిమిటేషన్ యాక్ట్‌లతో సంబంధం లేకుండా కేవలం సహజ న్యాయ సూత్రాల ఆధారంగా టైటిల్‌ను డిసైడ్ చేస్తారన్నారు. ఈ సహజ న్యాయ సూత్రాలకు సంబంధించి ఇంతవరకు ఎటువంటి చట్టాలు రూపొందించలేదన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఈ చట్టంపై పునరాలోచన చేసి రద్దు చేయాలని వారు కోరారు.

## సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ జగన్ రావాలి

హిందూపురం టౌన్, జనవరి 2 ప్రభాతవార్త


సమస్యలు తెలుసుకుంటున్న దీపిక

కులం, మత, పార్టీ బేధాల్లేకుండా పారదర్శకంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలంటే ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలని హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక అన్నారు. మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా హిందూపురం రూరల్ చౌలూరు గ్రామంలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో గడపగడపకు వెళ్లి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయా సంక్షేమ పథకాల అమలు తీరుతో పాటు సమస్యలు ఏవైనా ఎదుర్కొంటున్నారా అంటూ ఆరా తీశారు. గ్రామంలో గ్రామస్తులు తెలిపిన సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైసిపి నాలుగు సంవత్సరాల పాలనలో దేశంలోనే సంక్షేమంలో ఆదర్శంగా నిలిచిందని జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. రెండవమారు రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వస్తుందని అదేవిధంగా హిందూపురంలో కూడా వైసిపి జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మధుమతి, ఎంపిపి రత్నమ్మ, మండల కన్వీనర్ రాము, మార్కెట్‌యార్డువైస్‌చైర్మన్ మహేంద్రరెడ్డి, అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెత్తను రోడ్డుపై వేసి కార్మికులు నిరసన

హిందూపురం టౌన్, జనవరి 2 ప్రభాతవార్త


కార్మికులతో మాట్లాడుతున్న కమీషనర్ ప్రమోద్‌కుమార్

మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఆందోళన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పట్టణంలోని ప్రధాన రహదారులో చెత్తను రోడ్డుపై వేసి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అదేవిధంగా దున్నపోతుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఫోటో పెట్టి వినతిపత్రాన్ని అందచేశారు. చెత్తను రోడ్డుపైవేసి ఆందోళన ఉధృతంచేయడంతో మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్ కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేసి, సమాన పనికి సమానవేతనం అమలు చేయాలన్నారు. జిఒ నెంబర్-7 ప్రకారం క్లాప్ ఆటో డ్రైవర్లకు నెలకు 18,500 రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల నిరసనకు తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దతు తెలిపారు.

## అభివృద్ధి కావాలంటే చంద్రబాబు రావాలి...కాలవ

డి.హిరేహాళ్ జనవరి 2 ప్రభాతవార్త


ఎం.హనుమాపురంలో పార్టీ శ్రేణులతో కాలవ


ఇంటి ఇంటి ప్రచారంలో కాలవ, పార్టీ శ్రేణులు

రాష్ట్రం అన్ని రంగాలందు అభివృద్ధి కావాలన్నా, మన పిల్లల భవిష్యత్తుకు భరోసా కావాలన్నా తెదేపా జాతీయ అధ్య క్షుడు చంద్రబాబు నాయుడు తిరిగి సి.ఎం.కావాలని మాజీమంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పిలువునిచ్చారు. మంగళవారం డి.హిరేహాళ్ మండలం ఎం.హనుమాపురంలో తెదేపా మండల కన్వీనర్ వుడాల హనుమంతరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భవిష్యత్తుకు గ్యారెంటి-ఇది బాబు గ్యారెంటి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పలు అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరించారు. త్వరలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తెదేపా గెలుపుకు కృషిచేయాలని పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహాశక్త, ఆబిడ్డ నిధి, తల్లికి వందనం, అన్నతాద, యువగళంతో పథతకాలు అమలు పరచి అర్హులందరికి లబ్ది చేకూర్చడం చంద్రబాబు గ్యారెంటని కాలవ తెలిపారు. వైకాపా అధినేత సి.ఎం. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాలందు అదోగతి పాలుచేశారని రైతుల అభివృద్ధికి సి.ఎం.గా ఆయన చేసిందేమీ లేదని ప్రాజెక్టుల నిర్మాణం లేదు, డ్రిప్, బిందు పిరికరాలు లేవు, అటు రైతులు, సామాన్యులు, మరోపక్క విద్యార్థులందరు వైకాపా పాలనలో నష్టపోయారని కాలవ ఆవేదనవ్యక్తంచేశారు. వైకాపాసంక్షోభంలో కూరుకుందని జగన్‌రెడ్డికి, పార్టీకి ఒక్కొక్కరే వైకాపా నాయకులు దూరమవుతున్నారిన వైకాపామునుగుతున్న నావని ప్రజలు ఇదిదృష్టిలో ఉంచుకుని వచ్చే ఎన్నికల్లో తెదేపాకు అండగా నిలిచి పార్టీ గెలుపుకు చేయూత నివ్వాలని ఆయన ప్రజలనుకోరారు. ఈకార్యక్రమంలో ఎంపిటీసీలుగంగాధర,మొండి మల్లికార్జున, బూత్‌కమిటీకన్వీనర్ పాటిల్‌మోహన్‌రెడ్డి, తెదేపాశ్రేణులు ఎన్.పుష్పావతి, చంద్ర, శ్రీరాములు, కల్యం తిప్పేస్వామి, రామాంజనేయులు, వెంకటేశులు, మల్లికార్జునగౌడ్, మల్లికార్జునరెడ్డి, శ్రీకాంత్,మంజు,విరుపాక్షిగౌడ్, తాయప్ప, బీబీఆర్, నాగరాజు, బీమలింగప్ప, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్ ఆవిష్కరణ

డి.హిరేహాళ్ జనవరి 2 ప్రభాతవార్త


వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప రాయదుర్గం పట్టణంలోని తన స్వగృహంలో వార్త 2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆయన మంగళవారం ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్.టి.సిద్దప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, కోశాధికారి నాయకుల బండి చంద్రశేఖర్, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, సివిల్‌సప్లై ఉద్యోగులు సుధాకర్, కుమార్, లక్ష్మీనారాయణ హమాలీ యూనియన్ ఉపాధ్యక్షులు నాగరాజు, సభ్యులు బండి నాగరాజు, తిప్పేస్వామి, ఆంజనేయులు, దేవేంద్రప్ప, మిత్రులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులతో కలసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగ వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు వార్త యాజమాన్యంకు, సంస్థ ఉద్యోగులకు, విలేకరులకు, వారి కుటుంబ సభ్యులకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## కాపు వర్గీయులు రాజీనామాలు

డి.హిరేహాళ్ జనవరి 2 ప్రభాతవార్త


వైకాపాకు రాజీనామా చేసిన ప్రతులను చూపుతున్న ఆ పార్టీ శ్రేణులు

రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వర్గీయులు డి. హిరేహాళ్ మండలంకు చెందిన వైకాపా మద్దతు దారులు సర్పంచులు, ఎంపీటీసీలు, నామినేటెడ్ పదువుల్లో ఉన్న నాయకులు మూకుమ్మడి రాజీనామా చేసినట్లు ప్రకటన ద్వారా తెలిపారు. మంగళవారం సాయంకాలం డి.హిరేహాళ్ మండలం హిర్దేహాళ్ గ్రామం వద్ద ఎమ్మెల్యే తోటలో మండల వైకాపా కన్వీనర్ వన్నూరుస్వామి ఆధ్వర్యంలో సమావేశమై వారు మూకు మ్మడి రాజీనామాలుచేసి ఆ ప్రతులను పార్టీ అధిష్టానంకు పంపనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కాపుకు కాకుండ ఏపీఐఐసీ చైర్మెన్ మెట్టు గోవిందరెడ్డికి వైకాపా అధిష్టానం రాయదుర్గం ఎమ్మెల్యే స్థానం కేటా యిస్తున్నట్లు తెలియడంతో వార్తలు వెలవడడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కాపు వర్గీయులు తెలిపారు. మా నాయకుడు ఎమ్మెల్యే కాపుతో కలసి చర్చించి మా భవిష్యత్ ప్రణాళిక త్వరలోనే ప్రకటిస్తామని మా నయాకుడి తుదినిరణయమే మానిర్ణయమని వారు చెప్పారు. ఈ రాజీనామా చేసినవా రిలో సర్పంచిలు, ఉపసర్పంచిలు 14 మంది, 10 మంది ఎంపీటీసీలు, 8 మంది పార్టీ నామినేటెడ్ పదువుల్లో కొనసాగుతున్న వారు ఉన్నారు. సర్పంచిలు శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, లక్ష్మి, లీలావతి, యు.పుష్పావతి, పరమేశ్వరప్ప, హనుమంతరెడ్డి, గంగమ్మ, రామలక్ష్మి, రుద్రేష్, బళ్ళారి పార్వతి, ఉప సర్పంచిలు కరిడి మల్లికార్జున, లక్ష్మన్న, ఎరిస్వామి వారి పదవులకు రాజీనామ చేశారు. ఎంపీపీ పవిత్ర, ఎంపీటీసీలు గంగమ్మ, రుద్రమ్మ, సుజి మహేష్, యు.అనిత, ఎం.భారతి, శివలింగ, అంగడి రంగమ్మ, తిప్పేస్వామి, అనిత రాజీనామా చేశారు. వైకాపా పార్టీ పదవ్వుల్లో కొనసాగుతున్న నాయకులు వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి, వైకాపా జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ళ తిమ్మారెడ్డి, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఖాశింపీర, మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ బోజరాజునాయక్, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు బసవరాజు, మండల బీసీ సెల్ అధ్యక్షదు చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ లింగప్ప, సింగిల్ విండో అధ్యక్షులు విజయకుమార్‌లు తమ పదవులకు రాజనామా చేసిన వారిలో ఉన్నారు.

## సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

డి.హిరేహాళ్ జనవరి 2 ప్రభాతవార్త



ఎస్.ఐ.రంగడుయాదవ్‌ను సన్మానిస్తున్న వైకాపా నాయకులు

నూతన ఆంగ్ల నవత్సరంను పురస్కరించుకుని వైకాపా నాయకులు డి.హిరేహాళ్‌కు చెందిన ఎస్.ఐ.రంగడు యాదవ్‌ను సన్మానించి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం వైకాపా మండల మైనార్టీ నాయకుడు రహంతుల్ల ఆధ్వర్యంలో డి.హిరేహాళ్ పోలీస్‌స్టేన్‌కు వెళ్ళి కేక్ కట్‌చేసి సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలకు రాజకీయ పార్టీల కతీతంగా సేవలు అందించడంలో సఫలీకృతమయ్యారని వారు తెలిపారు. రాబోవు రోజుల్లో మీరు ఇక్కడ విధుల్లో ఉన్నంతవరకు ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలందించి ఇప్పటిలాగే ముమ్ముందు కూడా ప్రజాసేవతో మండల ప్రజలందరి మన్ననలు పొందాలని వారు ఎస్.ఐ.ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుజి మహేష్, ఉపసర్పంచి కరిడి మల్లికార్జున, వైకాపా శ్రేణులు శివరామరెడ్డి, నల్లబండ్ల వంద్రప్ప, శివారెడ్డి, ఎఫ్.ఏ.వంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## ధాతృత్వాన్ని చాటుకున్న ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్..!

- మైలారంపల్లిలో ముంపు బాధితులు 165 మంది 6.65 ఎకరాల సొంత భూమిలో రిజిస్టర్ పట్టాల పంపిణీ
- ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన పేదలకు సాయపడటం ఎంతో ఆనందంగా ఉందన్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్



పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్



ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌ను సన్మానిస్తున్న లబ్ధిదారులు

ఉరవకొండ, జనవరి 2 ప్రభాతవార్త

ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ధాతృ త్వాన్ని చాటుకున్నారు. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల పంచా యతీలోగల పీఏబీ ఆర్ నీటి ముంపునకు గురయ్యే మైలారంపల్లి గ్రామంలోని 165 మంది పేదలైన లబ్ధిదారుల పేరుమీద తన సొంత భూమి 6.65 ఎకరాలను రిజిస్టర్ చేయించి ఒక్కొక్కరికి 2.5 సెంట్ల చొప్పున ఇంటిస్థలం పట్టాలను పంపిణీ చేశారు. గ్రామంలో మంగళవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఎమ్మె ల్యే లబ్ధిదా రులైన మహిళలకు పట్టాలను పంపిణీ చేయగా ఇన్నాళ్ళకు మా కల సాకారమైందని మీకు రుణపడి ఉంటామంటూ లబ్ధిదారులు ఎమ్మె ల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లా డుతూ వరదల సమ యాల్లో, పీఏబీఆర్ నుండి దిగువకు నీటిని విడుదల చేసిన సమయాల్లో డ్యాం బ్యాక్ వాటర్ గ్రామంలోకి ప్రవేశించి పేదల ఇళ్ళను ముం చెత్తుండటంతో వారు ఆ సమయంలో నిలువ నీడలేక అష్టకష్టాలు పడుతూ వస్తున్నారన్నారు. వరదల సమయాల్లో వందలాది కట్టు బట్టలతో మిగులు తుండగా వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి వసతి భోజన సౌక ర్యాలు కల్పిస్తూ వస్తున్నామన్నారు. తమకు అనువైన చోట ఇంటిస్థలాలు ఇ చ్చి ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని బాధితులైన పేదలు కొన్ని సంవత్స రాలుగా వేడుకొంటుండగా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తూ వచ్చిందన్నారు. వేచి చూడటంవల్ల ఎలాంటి ప్రయో జనం లేదన్న ఉద్దేశంతో తన సొంత పం చాయతీ పరిధిలోని గ్రామమైన మైలారం పల్లిలో ముంపు బాధితులకు సొంత భూమిలో ఇంటిస్థలాలు పంచడం జరిగిందని ఇప్పుడు తనకెంతో ఆనందం గా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పయ్యావుల వెం కటరమణప్ప, వేలూరు నారాయణస్వామి, పయ్యావుల ఎర్రిస్వామి, వేలూరు కేశన్న, మాజీ ఎంపీ టీసీ నాగన్న, వడ్డే సురేష్, హరిజన లాలెప్ప, వడ్డే ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికుల సమష్యలను తక్షణమే పరిష్కరించాలి

- మాజీ పిసిసి అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్

అనంతపురం క్లాక్‌టవర్, జనవరి 2, ప్రభాతవార్త: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఈ రోజు న్యాయబద్ధమైన డిమాండ్లతో అనేక ఉద్యోగ వర్గాలు ఆందోళనలు మూడువారాలుగా చేస్తున్నారు. ప్రత్యేకించి మునిపల్ పారిశుధ్య కార్మికులు సమ్మెకు వస్తే ప్రస్తుతం ప్రభుత్వం ఆదికరాంలోకి కాకముందు పారిశుద్ధ్య కార్మికులను దేవతలుగా కీర్తిస్తూ వారికి పనిచేసే ప్రాంతంలో రక్షణ పరికరాలే కాకుండా ఎక్కువగా వాళ్ళు మురికి సంబంధించి పరిస్థితులు ఎదుర్కొం టు న్నారు కాబట్టి వైద్యపరమైన ప్రయోజనాలు కలగజేస్తాం దాదాపు 6వేలు ఇస్తామని మాట్లాడడం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ఇవ్వలేక పోవ డం దయచేసి ప్రభుత్వం పెద్దల్లారా మీరు జనల్లోకి రండి ఆంధ్రప్రదేశ్ ఒక చెత్తకుప్పలా మురికిగా మారిపోయింది. ప్రజా ఆరోగ్యమనేది మీ యెక్క పంతాలకు మీ యెక్క రాజకీయమైన అంశాలకులోనై ప్రజా ఆరోగ్యన్ని ఈ రోజు పణంగా పెట్టారు. రాష్ట్రంలో ఎక్కడికి పోయినా చెత్తకు ప్పలు దుర్వాస నతో నిండిపోయింది. మేము రాజకీయంగా మాట్లాడలేదు, రాష్ట్ర పౌరులుగా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి మున్సిపాలిటి పన్నులు కట్టే వాసులుగా కనీసమైన బాధ్యత ప్రజా ఆరోగ్యన్ని సంరక్షించాల్సి ఒదిగా తెలియజే స్తున్నాం. తక్షణం మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించి మాటనిల బెట్టుకోవా లన్నారు. అలాగే అంగన్వాడి, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులకు మీరు ఇచ్చిన మాట తప్పడం వల్ల వారు పమ్మెలో ఉన్నారు. చివరకు రాత్రి పూట వీధిలైట్లు కూడా వెలగని పరిస్థితిలు ఉన్నాయి. కనుక ఎమ్మెల్యేలు, మ ంత్రులు, అది కారులు ఆయా ప్రాంతాల్లో ప్రజల వద్దకు రావాలి తక్షణమే మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరి ంచాలి. ప్రజా ఆరోగ్య పనంగా పెట్టవద్దని ప్రజల ఆరోగ్యని కాపాడాలని వారు కోరడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాపరెడ్డి, సీనియర్ నాయకులు కాపు గాజుల వాసు, కడియాల ఫక్ర ద్దిన్, ఓబిసి జిల్లా అధ్యక్షులు రామ్ చరణ్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇమామ్ , బుక్క రాయసముద్రం మండల కన్వీనర్ సురేష్, నగర మైనార్టి అధ్యక్షులు శర్మాస్ వలీ, కృష్ణ, ఎన్ఎస్‌యుఐ నాయకులు పులి రాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

## రాష్ట్ర గవర్నర్ అబ్దుల్‌నజీర్ పర్యట ఏర్పాట్లు పరిశీలన

బుక్కరాయసముద్రం, జనవరి 2 ప్రభాతవార్త

రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ పర్యటన ఏర్పాట్లను మంగళవారం జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ పరిశీలించారు. ఈ నెల 6వ తేదిన రాష్ట్ర గవర్న ర్ అనంతపురం నగరంలోని జేఎన్టీయూ కళాశాలలో నిర్వహించే కార్యక్ర మంలో పాల్గొని అనంతరం మధ్యాహ్నం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్ర మంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ పర్యటనకి సంబందించి జేఎన్టీ యూ కళాశాల, బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఏర్పాట్లను జాయి ంట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్బంగ జాయింట్ కలెక్టర్ మాట్ల డుతూ గవర్నర్ పర్యటనకు సంబందించి అన్నిరకాల ఏర్పాట్లను పూర్తి చేయా లని అదికారులను ఆదేసించారు. రాష్ట్ర గవర్నర్ పర్యటను విజ యవంతం చేసేందుకు అదికారులు పకడ్బందీ ఏర్పాట్లను చేపట్టాల న్నారు. సమావేశానికి హాజరయ్యే అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు అవసరమైన సదుపా యాలు కల్పించాలని, తాగునీటి సైకర్యం ఏర్పాటుచేయాలని, విద్యుత్ సమ స్యలు లేకుండా చూడాల న్నా రు. సభా స్టలికుర్చీలు, బ్యారికేడ్‌ల ఏర్పాటు చేయాలని పటిష్ట బందోబ స్తును ఉండా లన్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా గవర్నర్ పర్యటన జరిగేలా అన్ని ఏర్పాట్లు సకాల ంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్‌రెడ్డి, డిఆర్ఓ గాయత్రీ దేవి, ఆర్డీఓ గ్రంధివెంకటేష్, జేఎన్టీయూ రిజిస్టర్ డీపీఓ ప్రభాకర్‌రావు, ఐసిడి ఎస్‌పిడి శ్రీదేవి, వ్యవ సాయశాఖ జెడి సుబ్రహ్మణ్యం ఎలిఎం సత్యరాజ్, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, మండల తహ శీల్దార్ రమాదేవి, ఎంపీడిఓ తేజోత్స్న తోపాటు వివిద శాఖల అధికారులు తదితిరులు పాల్గొన్నారు.



గవర్నర్ పర్యటన ఏర్పాట్లను పరిశీ లిస్తున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

## ప్రజా ఆరోగ్యానికి సీఎం జగన్ అత్యధికప్రాధాన్యత

- మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్

అనంతపురం సిటీ, జనవరి 2 ప్రభాతవార్త

ప్రజా ఆరోగ్యానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు, నగరంలోని 29వ డివిజన్ కార్పోరేటర్ అయిన సైఫుల్లా బేగ్ కొనియాడారు. నగరంలోని 38వ సచివాలయంలో జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా జరగగా కంటి పరీక్షలు పొందిన లబ్ధిదారులకు మంగళవారం ఆయన ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజలకు ఇంటి వద్దకే వైద్య సేవలు అందించేందుకై జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అందులో భాగగా ప్రతిసిటీ03 : కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న సైఫుల్లా బేగ్

ఇంటి వద్దకు వైద్య బృందం వెళ్లి వివిధ రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహించారన్నారు. అందులో వైద్య సేవలు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్య సేవలను అందిస్తున్నారన్నారు. అంతేకాకుండా ఇంటి వద్దే కంటి పరీక్షలు నిర్వహించిన వారికి అవసరమైన వారికి కంటి అద్దాలను ఉచితంగా అందిస్తుండటం దేశ చరిత్రలోనే ప్రథమం అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో 37, 38 సచివాలయల కన్వీ నర్ షేక్ జావిద్, ఖాదర్ బాషాలతోపాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కంటి అద్దాలను పంపిణీ చేస్తున్న సైఫుల్లా బేగ్

## జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలి

- జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి.

అనంతపురం రూరల్, జనవరి 02 ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. మంగళవారం అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీ సచివాలయం 2 నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపును జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సందర్శించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సలహాలు సూచనలు చేసి ప్రజలందరూ సద్విని యోగం చేసుకునేలా వలంటర్లు, మరియు ఆరోగ్య సిబ్బంది చురుగ్గా పని చేయాలని దీర్ఘకాలిక సంబంధిత జబ్బులు ఉన్న వారికి ముఖ్యంగా ఆరో గ్యశ్రీ పరిధిలోకి వచ్చే పేషెంట్లు అందరిని ఈ క్యాంపునకు తీసుకొని వచ్చి వైద్యుల ద్వారా పరీక్షలు జరిపించి వారికి తగు వైద్య సేవలు అందిం చాలని సూచించారు. అదే విధంగా దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికి అందించే వైద్య సహాయం ఇటీవల ప్రభుత్వం రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు పెంచిన విషయాన్ని గుర్తు చేసి దీనిపై ప్రజలందరికి అవగాహన కల్పిం చాలన్నారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్షలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను సందర్శించి అక్కడ ఉన్న గర్భవ తులకు అందే వైద్య సేవలపై ఆరా తీశారు. అలాగే కంటీ వైద్య శిబిరాన్ని సందర్శించి అర్హులైన అందరికి కంటీ ఆపరేషన్‌లను చేయించాలని జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్‌కు మరియు జిల్లా వైద్యఆరోగ్యశాక అధికారికి ఆదేశించారు. అనంతరం ప్రభు త్వం నూతనంగా జారీచేసిన డా.వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ కార్డు లను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.ఈ.బి.దేవి, ప్రోగ్రాం ఆఫీసర్ డా.యుగంధర్, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినే టర్ డా.కిరణ్‌కుమార్‌రెడ్డి, డా.మనోజ్, గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్, ఎంపిడిఓ వై.పుల్లయ్య, పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా, ఆరోగ్యశాఖ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం నూతనంగా జారీచేసిన డా.వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ కార్డులను అందజేస్తున్న కలెక్టర్.

## అయోధ్య రామ దర్శనం కోసం ప్రపంచం ఎదురు చూస్తోంది

అనంతపురం సిటీ, జనవరి 2 ప్రభాతవార్త

అయోధ్యలోని రాముని దర్శనం కోసం ప్రపంచంలోని హిందువులంతా ఎదురు చూస్తున్నారని డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య పేర్కొన్నారు. నగరంలోని పలు ప్రాంతాలలో అయోధ్య రామమందిరం ట్రస్టు ఆధ్వర్యంలో పంపించిన అక్షింతలను డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య మంగళవారం పంపిణీ చేశారు. కోనేటి రమణబాబు, మల్లికార్జునల ఆధ్వర్యంలో ఇంటింటికీ అయోధ్య అక్షింతలు పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాల్గొని, పలుకుటుంబాలకు అక్షింతలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాముడు పుట్టిన నేలపైన ఎన్నో దశాబ్దాల తర్వాత రామ మందిర నిర్మాణం అయోధ్యలో నిర్మాణం కావడం మహోన్నత ఘట్టమన్నారు. అలాంటి కార్యక్రమంలో భాగస్వామ్యం కల్పించేలా ఇంటింటికీ అక్షింతలు పంపిణీలో తాను భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. అయోధ్య నుంచి అనంతపురం వరకు అక్షింతలు తీసుకొచ్చి పంపిణీ చేసిన నిర్వహకులను డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య అభినందించారు. కార్యక్రమంలో పలువురు నిర్వహకులతోపాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు.



అయోధ్య రామ అక్షింతలను పంపిణీ చేస్తున్న డిప్యూటీ మేయర్

## అనంత పని విధానానికి తార్కాణమే అనంతమైన సభ

- సామాజిక సాధికార యాత్ర సభపై కెవిఆర్ విశ్లేషణ

అనంతపురం, జనవరి 2 ప్రభాతవార్త బ్యూరో

ప్రజల్లో ఉన్న వారిని, ప్రజలే ఋ్వాస, ధ్యాసగా జీవించు వారిని ఎప్పుడు ప్రజలు తమ హృదయాలలో శాశ్వతంగా నిలుపుకుంటారు. అనేదానికి నిదర్శనమే అనంతపురంలో జరిగిన సామాజిక సాధికార సభ దిగ్విజయం కావడం. గుడ్లగూబ వెలుగులు చూడలేదు. రాక్షస మూకలు మంచిని మెచ్చుకోలేరు అన్నట్లు, విజయవంతమైన సభను కూడా, పచ్చ కళ్లతో చూసి, మసి పూసి మారేడు క ఆయ చేయడం, అంటే సత్యాలను దాచిపెట్టడమే. ఇది ఎవరికీ నష్టమో పిచ్చి రాతలు రాసేవారే చెప్పాలన్నారు. అలాంటి మత్తుతో, ప్రతి పక్షాలను కిక్కు నెక్కిస్తే, అనంత విజయం ఆరడుగుల ముందుకు వస్తుంది అనడంలో అతియోక్తి లేదని బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ కెవి.రమణ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆయన మంగళవారం ప్రభాతవార్తకు ఒక ప్రకటన విడుదలచేశారు. అనంత నాయకత్వంలో, అనంతమైన అభివృద్ధి జరిగిన మాట దాచి పెట్టడం అంటే అరచేతిలో అగ్నిప నకణికలను పెట్టుకోవడమే అవుతుంది. నగరం నలు దిక్కుల అభివృద్ధిలో అనంత ముద్రలే కనబడుతాయి. గతంలో చేసినవి ఏ ఒక్కటైనా కనబడుతాయని చెప్పగలిగే దమ్ము ఏ ఒక్కరికైనా ఉందా.. స్వాతంత్ర్యానంతరం ఒక్క నగరంలోనే దాదాపు 800 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరగడం దేశంలో ఎక్కడైనాచూడగలమా..? ఇదే మేటి అనడంలో అతిశయోక్తి ఉన్నదా..? ఇందులో ముఖ్యమంత్రి జగన్‌మోహ న్‌రెడ్డి మొదలుకొని, వైఎస్ఆర్‌సిపి శ్రేణుల సమిష్టి కృషి, వీటన్ని ంటికి మించి, అనంత లీడర్‌షిఫ్ మనకు ప్రత్య క్షంగా కనబడుతుందన్నారు. అందుకే అనంత వెంకటరామిరెడ్డి అనంతపురం నియో జకవర్గ ప్రజలలో మరీ ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మై నార్టీ హృదయాలలో ఉన్నాడని, మరో క్కసారి సామాజిక సాధికార యాత్ర సభ ద్వారా తేటతెల్లమైందన్నారు. దీనిని చూసిన ప్రతిపక్షాలు, పచ్చ పత్రికలు బిక్కమొ ఖం వేసి, వెర్రి రాతలు, పిచ్చి కూతలు కూస్తున్నారని నగర ంలో నలిదిక్కు లచర్చించు కుంటున్నార న్నారు. అందుకే అనంత ప్రజలు శాశ్వతంగా అనంత వెంకటరామిరెడ్డి మాకు ప్రతినిధిగా ఉండాలని రాబోయే ఎన్నికల్లో 2024 ఎ న్నికల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఇది అనంత నగరంలో ఎవరిని అడిగినా చెప్పే మాట. అతేకాకుండా నగర సుందరీక రణలో భాగం గా వెడల్పాటి రోడ్లు, నిత్యం తాగడానికి మంచి నీరు, సమృద్ధ కరమైన డ్రైనే జీ, ఏర్పాటు, ఇవన్నీ ప్రత్యక్షంగా చూసి, అనుభవిస్తున్న అనంత ప్రజలు, అనంతంగా, అనంత అన్నను తమగుండెల గుడిలో నిలుపుకుంటారు.



కెవి.రమణ

## సమాజంలో వాస్తవాలను వివరిస్తున్న వార్త

- ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి

అనంతపురం సిటీ, జనవరి 2 ప్రభాతవార్త

సమాజంలో జరుగుతున్న వాస్తవ అంశాలను అందిస్తున్న ఘనత వార్త దినపత్రికకే చెందుతుందని వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. వార్త దినపత్రిక 2024 క్యాలెండర్‌ను వైసీపీ నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డితో కలిసి ఆయన మంగళవారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్త దినపత్రిక పార్టీలకు అతీతంగా వాస్తవ దృక్పథంతో వార్తలను పాఠకుల కు అందిస్తోందన్నారు. వార్త పాఠకులకు ఈ సందర్భంగా ఆయన నూతన సంవత్స ర శుభాకాంక్షలను తెలియజేశారు. కార్యక్రమంలో వైసీపీ జిల్లా కార్య దర్శి రాధకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెల వేణుగోపాల్, ఎంఎల్ఓ ఎద్దుల అమర్‌నాథ్‌రెడ్డి, వైసీపీ యువజన విభాగం నేతలు శివారెడ్డి, ఆసిఫ్, బాబాసలామ్, నరసింహారెడ్డి, వైసీపీ అనంతపురం అర్బన్ సోషల్ మీడియా కన్వీనర్ గోళ్ల చావన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి

## రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నల్లచెరువు, జనవరి 2, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కె.పూలకుంట గ్రామ సచివాలయంనందు ప్రభుత్వం చేపట్టిన రెండవ విడత జగనన్నఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండల వైద్యాధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజలకు వైద్యం పట్ల పలు సూచనలు తెలియజేసి, ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకొని మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆసుపత్రులకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మునెపన్నడు ఇవ్వనంత ప్రాధాన్యత పేదవారి వైద్యానికి ఇచ్చారనీ, గత సెప్టెంబర్ నెల నందు మొదటి విడత జగనన్న ఆరోగ య కార్యక్రమం ద్వారా మెరుగైన వైద్యాన్ని అందించగలిగామన్నారు. అంతేస్థాయిలో మెరుగైన వైద్యుల ద్వారా పేదల వారికి వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. పేదవారి వైద్యానికి ప్రభుత్వమే భరోసా ఇస్తున్న దన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు. అనంతరం వచ్చిన రోగులకు జగనన్న ఆరోగ్య సురక్ష పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శకుంతల, తహసిల్దార్ రవికుమార్, ఎంపిపిలు రమణారెడ్డి, వైఎస్ ఎంపిపి నారాయణ స్వామి, మండల హైదర్‌వలి, బిసి స్టేట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ యూసుఫ్, ఆలయ కమిటీ చైర్మెన్ దేవరింటి భాస్కర్‌రెడ్డి, మెంబర్ గోవింద్‌రెడ్డి, జెసిఎస్ రాజశేఖర్, నాసు నరసింహులు, మాజీ సర్పంచ్ అక్బర్, నాగభూషణ యాదవ్, ఉత్తన్న, రఫీ, సానే హరినాథ్‌రెడ్డి, మైనార్టీ నాయకులు రఫీ, ఆరోగ్య సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్‌లు పాల్గొన్నారు.



రోగులకు ఆరోగ్య పరీక్షలునిర్వహిస్తున్న ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి



గ్రామ ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే

## ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించడమే జగనన్న ధ్యేయం

- ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిరూరల్, జనవరి 2 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. పట్టణ సమీపంలోని గన్నెవారిపల్లికాలనీలోని ఎంఇఒ కార్యాలయం ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్‌క్యాంపును మంగళవారం ఆయన ప్రారంభిం చారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడతలో భాగంగా ఈ హెల్త్‌క్యాంపును ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికి ఉచిత వైద్యపరీక్షలు, సీనియర్ వైద్యుల నుండి ఉచిత సంప్ర దింపులు, ఉచిత మందుల పంపిణీ చేపట్టి వంద శాతం నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత వ్ం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపటి ్టందన్నారు. జగనన ్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి రిపోర్టులను ఎమ్మెల్యే అందచేశారు. ఈ కార్యక్ర మంలో పలువురు అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

## మూడు నెలల్లో వైసీపీ ఖాళీ అవుతుంది

రామగిరి, జనవరి 2 ప్రభాతవార్త

**(మొదటి పేజీ తరువాయి )** మరో మూడు నెలల్లో వైసీపీ పూర్తిగా ఖాళీ అవుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం ఎంసి.పల్లి పంచాయితీకి చెందిన పలువురు కీలకవైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీ సీనియర్ నాయకుడు ఎల్.నారాయణచౌదరి ఆధ్వర్యంలో పార్టీలోకి రాగా మాజీ మంత్రి పరిటాల సునీత వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో గరిమేకలపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు కురుబ శంకర్, మాలగోపాల్, గొల్ల శివకుమార్, ఎంసి.పల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు బోయ రామాంజినేయులు, ఎం.నారాయణ, ముత్యాలప్ప, పెద్ద నరసింహులు, గురుప్రసాద్, చిన్న నరసింహులు వారి అనుచరులు పార్టీలోకి చేరారు. వైసీపీ ప్రభుత్వ విధానాలతో విసిగిపోయి స్థానికంగా ఉన్న నాయకులకు అలాగే ఎమ్మెల్యే ప్రకాస్‌రెడ్డి వైఖరి నచ్చక తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వారు చెప్పారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంపై కేవలం ప్రజల్లోనే కాకుండా వారి సొంత పార్టీలో కూడా వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. ముఖ్యంగా రామగిరి మండలంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లే దన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే సో దరుల చర్యలతో చాలా మ ంది విసిగిపోయి తెలుగుదేశ పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. మినీ మ్యానిఫెస్టోలోని పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె సూచించారు.